నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం
9 జూన్
2024
పేజీలు 8

గుంటూరు పల్నాడు



## బాబోయ్
# బియ్యం కొనలేం..!

బియ్యం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కొంతమంది బియ్యం వ్యాపారులు మార్కెట్లో కొరత సృష్టించి ధరలు అనూహ్యంగా పెంచుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఏడాది మన జిల్లాలో పండిన వరి ధాన్యం పెద్ద ఎత్తున పొరుగు రాష్ట్రాలకు తరలిపోయినట్లు దీనివల్ల మార్కెట్‌లో ధాన్యం కొరత ఏర్పడటం, నిల్వలు తరిగిపోతుండటంతో ధరలు అంతకంతకూ పెరుగుతున్నాయి. సన్నరకాలు కిలో బియ్యం ధర టోకు మార్కెట్‌లో కిలో రూ.54 నుంచి రూ.58 వరకు విక్రయిస్తున్నారు. టోకు మార్కెట్‌లో బీపీటీ పాత బియ్యం కిలో రూ.55, కొత్తవి రూ.52, హెచ్‌ఎంటీ రకం కిలో రూ.56, జేజీఎల్ కిలో రూ.57 వంతున అమ్ముతున్నారు. టోకు వ్యాపారుల నుంచి రిటైల్ వ్యాపారులు వినియోగదారులకు అమ్మేసరికి కిలోకు రూ.2 నుంచి రూ.4 వరకు పెంచి విక్రయిస్తున్నారు. కొన్ని రకాలు వివిధ బ్రాండ్ల పేరుతో కిలో రూ.61కు విక్రయిస్తున్నారు. సాధారణ రకాల బియ్యం కిలో రూ.52 ధర పలుకుతుండటంతో సామాన్యులు కొనుగోలు చేయలేక అల్లాడిపోతున్నారు. మార్కెట్‌లో ధాన్యం నిల్వలు తరిగిపోవడం, సన్నరకాల బియ్యం కొరత ఉండటంతో ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. చేబ్రోలు ప్రాంతానికి చెందిన మిల్లు యజమాని ఒకరు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని ధరలు ఈసారి చూస్తున్నామన్నారు. అయినప్పటికీ నాణ్యమైన ధాన్యం నిల్వలు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. గతేడాది నిల్వచేసిన వ్యాపారులకు పెద్దగా లబ్ధి చేకూరకపోవడంతో ఈసారి నిల్వలపై ఆసక్తి చూపలేదన్నారు. గ్రామాల్లోనూ రైతులు వద్ద నిల్వలు అంతంత మాత్రంగానే ఉన్నాయన్నారు.

మూడు నెలలుగా ఇదేవిధంగా ఉందని చెప్పారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో గతేడాది ఖరీఫ్ సీజన్, రబీ సీజన్‌లో ధాన్యం ఎక్కువగా తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు తరలిపోయింది. అక్కడి వ్యాపారులు

మిగతా 3వ పేజీలో

**ఇంట్రో....బియ్యం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దీంతో సామాన్య ప్రజలు బియ్యం కొనుగోలు చేయాలంటే కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బహిరంగ మార్కెట్లో బియ్యం ధర విపరీతంగా పెరుగుతోంది. ప్రస్తుతం రైతుల దగ్గర ధాన్యం లేదు. గతంలో ధాన్యం కొనుగోలు చేసిన వ్యాపారులు వాటిని నిల్వచేసి మార్కెట్లో మాంద్యం సృష్టించడంతో బియ్యం రేటు పెరుగుతోందని చెబుతున్నా రు. పెరుగుతున్న బియ్యం రెండు కంట్రోల్ చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. దీనికి తోడు మార్కెట్‌లో ధాన్యం కొరత ఏర్పడటం, నిల్వలుతరిగిపోతుండటంతో ధరలు అంతకంతకూ పెరుగుతున్నాయనే వాదన కూడా ఉంది...**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

- అన్ని రకాలు కిలో రూ.50 పైనే
- పొరుగు రాష్ట్రాలకు తరలిపోయిన ధాన్యం
- వ్యాపారుల వద్ద ధాన్యం నిల్వ
- పాత బియ్యం పేరుతో మోసం
- బ్రాండ్ల పేరుతో బియ్యం విక్రయం
- పాలిష్ చేసి చౌక ధరల బియ్యం బీపీటీల్లో కల్తీ

# మెడికల్ వ్యాపారుల దందా

ఉమ్మడి గుంటూరుజిల్లావ్యాప్తంగావెయ్యికిపై మెడికల్ షాపులు ఉన్నాయి.ఈ షాపుల్లో విచ్చలవిడిగా మందుల అమ్మకాలు అడ్డగోలుగా ఔషధాల అమ్మకాలు సాగుతున్నా ఔషధ అధికారులు ఏమాత్రం పట్టించుకోవటం లేదు.జ్వరం వస్తే డోలో 650 వేసుకుంటే తగ్గిపోతుంది.. దీని ధర రూ.2లు.. అదే జ్వరం వచ్చిందని మెడికల్ షాపునకు వెళితే రూ.100కు తగ్గకుండా బాదేస్తారు.. జ్వరానికి వందఎందుకంటారా..మరి వచ్చినకొనుగోలుదారుడిని రూ.2లతోవదిలేస్తారా..ఎంతో కొంత రాబట్టవద్దు.. అదీ ఇదీ అని రూ.100పైనే బిల్లు చేస్తారు. ఆ మందులు వేసుకుంటే తగ్గక చస్తుందా.. ఎందుకంటే అందులో ఒకటి డోలో 650 ఉండనే ఉంటుంది. మరి మిగిలిన మందులెందుకంటారా అదే మెడికల్ షాపుల వ్యాపార రహస్యం..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



జలుబు చేస్తే మాన్‌టెక్ ఎల్‌సీ, సెట్రోజన్.. ఈ రెండు రకాల టాబ్లెట్‌లు రూ.20లు..రోజులో ఉదయం ఒకటి.. సాయం త్రం ఒకటి చొప్పున రెండు రోజులు వేసుకుంటే.. జలుబు మటుమాయం.. అంటే రెండు రోజులకు సుమారు రూ. 40లు ఖర్చు అవుతుంది. అదే మెడికల్ షాపునకు వెళ్లి చూడండి.. నాలుగు రకాలకు తగ్గకుండా మందులు ఇచ్చేస్తారు. బిల్లు చూస్తే రూ .200లకు తగ్గదు. ఇలా ఏదైనా సరే మందుల షాపునకు వెళ్లామా

మిగతా 3వ పేజీలో

- రోగులపై మోయలేని భారం
- కొనలేక లబోది బో మంటున్న రోగులు
- సాధారణ మందుల ముసుగులో జనరిక్
- మోసపోతున్న కొనుగోలుదారులు

# భూగోళశాస్త్రం

## APPSC, TSPSC

### గ్రూప్-1, 2, జె.ఎల్., డి.ఎల్., నెట్, స్లెట్

**15. క్రింది నదులు ప్రవహించే మార్గాలను అనుసరించి ఉత్తరం నుండి దక్షిణానికి వరుసక్రమంలో అమర్చండి.**

1. కావేరి, పెన్నా, కృష్ణా, తుంగభద్ర,మహానది
2. కృష్ణా, గోదావరి, తుంగభద్ర, పెన్నా, మహానది
3. గోదావరి, కృష్ణా, తుంగభద్ర, పెన్నా, కావేరి
4. గోదావరి, కృష్ణా, పెన్నా, తుంగభద్ర

జవాబు : 03

వివరణ : ఉత్తరం నుండి దక్షిణానికి వరుసక్రమంలో చూసినట్లయితే

గోదావరి నది మహారాష్ట్ర, తెలంగాణలో, ఎ.పిల గుండా ప్రవహిస్తుంది కనుక ఇది మొదటిగా గుర్తించవచ్చు.

కృష్ణా హంసలదీవి వద్ద బంగాళాఖాతంలో కలవడం వలన గోదావరి తర్వాత వరుసక్రమం కృష్ణానది.

కృష్ణానదికి పొడవైన ఉపనది తుంగభద్ర

పెన్నానది రాయలసీమ గుండా ప్రవహిస్తూ నెల్లూరు వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది.

కావేరినది చివరగా తమిళనాడులో శ్రీరంగం వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది.

**16. క్రింది వానిలో సరికాని జత ఏది?**

1. మ్యాంగో షవర్స్ – కేరళ
2. ఆంధీలు – ఉత్తరప్రదేశ్
3. చెర్నో బ్లోసమ్స్ – కర్ణాటక
4. కాల బైశాకిలు – మధ్యప్రదేశ్

జవాబు : 04

వివరణ : వేసవికాలంలో కురుస్తున్నటువంటి చిరు జల్లులను సంవహన వర్షపు జల్లులు లేదా ఋతుపవన ఆరంభపు జల్లులు అని ప్రాంతీయంగా వివిధ పేర్లతో పిలుస్తారు.

కేరళ – మ్యాంగో షవర్స్

ఉత్తరప్రదేశ్ – ఆంధీలు

కర్ణాటక – చెర్నోబ్లోసమ్స్

పశ్చిమబెంగాల్ – కాలబైశాఖిలు

జార్ఖండ్

**17. థార్ ఎడారికి సంబంధించి సరైన అంశాలను గుర్తించుము**

ఎ. ఇది దేశ వాయువ్య ప్రాంతంలో 2 లక్షల చ.కి.మీ. విస్తీర్ణంలో ఉన్నది.

బి. రాజస్థాన్, పంజాబ్, హర్యానా, గుజరాత్ రాష్ట్రాలలో విస్తరించి ఉన్నది.

సి. సాంబార్ సరస్సు థార్ ఎడారిలో ఉన్నది.

డి. 'టాని' నది థార్ ఎడారి గుండా ప్రవహిస్తున్నది.

1. ఎ,బి,సి మరియు డి　　2. ఎ,బి మరియు సి
3. ఎ,బి మరియు సి　　4. ఎ మరియు బి

జవాబు : 01

వివరణ : థార్ ఎడారి 2 లక్షల చ.కి.మీ.ల విస్తీర్ణంలో 90% రాజస్థాన్‌లో, మిగిలిన 10% దక్షిణ పంజాబ్, దక్షిణ హరియాణా, ఉత్తరగుజరాత్‌లో విస్తరించి ఉన్నది. ఇక్కడ దండియాలు అనే ఉప్పునీటి సరస్సులు ఏర్పడుతున్నాయి. ఇక్కడ తాని,బాణీ నదులు ప్రవహిస్తున్నాయి.

**18. గుజరాత్‌లోని ద్వారకాలో పోలిస్తే అరుణాచల్ ప్రదేశ్‌లో దాదాపు 2గం.ల ముందే సూర్యోదయం జరుగుతుంది. కారణం?**

1. ద్వారక కన్నా అరుణాచల్‌ప్రదేశ్ 30 రేఖాంశాలు పశ్చిమాన ఉన్నందున
2. ద్వారక కన్నా అరుణాచల్ ప్రదేశ్ 30 రేఖాంశాలు తూర్పున ఉన్నందున
3. అరుణాచల్‌ప్రదేశ్ ద్వారక కన్నా ఉత్తరంగా ఉన్నందున
4. ద్వారక కన్నా అరుణాచల్ ప్రదేశ్ ఎక్కువ ఎత్తులో ఉన్నందున

జవాబు : 02

వివరణ : భారతదేశం రేఖాంశాల పరంగా $68^0 7'$ నుండి $97^0 25'$ తూర్పు రేఖాంశాల మధ్య విస్తరించి ఉంది. ($30^0$ రేఖాంశం) సూర్యుడు ఒక రేఖాంశం లోనికి దాటుటకు పట్టు సమయం 4ని॥లు. తూర్పున ఉన్న అరుణాచల్‌ప్రదేశ్‌లో ముందే సూర్యోదయం అవుతుంది.

**19. క్రింది వాటిని పరిశీలింపుము**

ప్రతిపాదన (ఎ) : గద్వాల్ చీరలు ప్రపంచ ప్రఖ్యాతి గాంచినవి

కారణం (ఆర్) : గద్వాల్‌ను కాటన్ సీడ్ బౌల్ ఆఫ్ తెలంగాణ గా పేర్కొంటారు.

1. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
2. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.
3. (ఎ) మరియు (ఆర్) రెండూ సరేనవే మరియు (ఏ) కి (ఆర్) సరియైన వివరణ
4. (ఎ) మరియు (ఆర్) సరైనవే కాని (ఏ)కి (ఆర్) సరియైన వివరణ కాదు

జవాబు : 03

వివరణ : గద్వాల్ చీరలను పట్టు, నూలు పోగులు మిశ్రమంతో చేస్తారు. తిరుపతి వెంకటేశ్వరస్వామికి నాలుగు దశాబ్దాలుగా గద్వాల్ పట్టు వస్త్రాలను పంపిస్తున్నారు. గద్వాల్ చీరలకు 2012లో భౌగోళిక గుర్తింపు లభించింది.

**20. క్రింది వాటిని జతపరుచుము**

1. పచ్చబంగారం　　ఎ. చాల్కో పైరైట్
2. ఎర్ర బంగారం　　బి. రాగి
3. నల్లబంగారం　　సి. బొగ్గు
4. తెల్ల బంగారం　　డి. పత్తి

1. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3. 1–సి, 2–ఎ, 3–బి, 4–డి
4. 1–బి, 2–డి, 3–సి, 4–ఎ

జవాబు: 01

వివరణ : 1. చాల్కోపైరైట్ అయస్కాంత లక్షణాలతో కూడిన ఖనిజం. దాని పసుపు లోహ రూపాన్ని బట్టి పచ్చబంగారం అని పిలుస్తారు.

2. రాగి మంచి ఉష్ణవాహకం, విద్యుత్ వాహకం. ఎరుపు–నారింజ రంగుల మిశ్రమ రంగును కలిగి ఉండును.

3. బొగ్గు భూమిలో అంతర్గతమైన వృక్ష అవశేషాల రూపాంతరం. దీనిని నల్ల బంగారం అంటారు.

4. పత్తి అనేది మెత్తని, మృదువైన, దారముగా అవగల పీచు పదార్థం.

**21. క్రింది వానిలో సరైన ప్రవచనాలను గుర్తించుము.**

ఎ. తెలంగాణ రాష్ట్రం భారతదేశానికి 40% విత్తనాలను ఉత్పత్తి చేస్తుంది.

బి. తెలంగాణ రాష్ట్రంను విత్తనాల రాష్ట్రంగా పిలుస్తున్నారు.

సి. హైబ్రిడ్ జొన్న, బాజ్రా, విత్తనాలు నిజామాబాద్ నుండి సేకరిస్తున్నారు.

డి. దేశంలో హైబ్రిడ్ వరి విత్తనాలలో 90–95% కరీంనగర్ నుండి ఉత్పత్తి చేస్తున్నారు.

1. ఎ మరియు బి　　2. బి మరియు సి
3. ఎ,బిమరియు సి　　4. ఎ,బి,సి,డి

జవాబు : 4

వివరణ : భారతదేశ విత్తన రాజధాని – తెలంగాణ. వరి, మొక్కజొన్న, కందులు, పత్తి, సోయాబీన్, ఆముదం రకాల పంటలకు అవసరమైన నాణ్యమైన విత్తనాల ఉత్పత్తికి అనూకలమైన వాతావరణ పరిస్థితులు నేలలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి.

**22. నేలలలో క్రింది ఇవ్వబడిన అంశాలలో సరికాని అంశాన్ని గుర్తించండి?**

1. లాటరైట్ నేలలు–ఆమ్లనేలలు
2. దుబ్బ నేలలు–బంకమట్టి శాతం తక్కువ
3. చల్కనేలలు – ఇసుకతో కూడిన నేలలు
4. నల్లరేగడి నేలలు – రేగర్ నేలలు

జవాబు : 2

వివరణ : 1. బ్రిక్ సాయిల్ నేలలు అని లాటరైట్ నేలలు అంటారు. ఈ నేలలు ఆమ్ల లక్షణాలను కలిగి ఉంటాయి.

2. దుబ్బనేలలో ఇసుక రేణువులు తక్కువ శాతం, బంకమట్టి శాతం ఎక్కువగా ఉంటుంది.

3. చల్కనేలలో ఇసుక రేణువులు అధిక శాతంలో ఉండి బంకమన్ను తక్కువగా ఉంటుంది.

4. నల్లరేగడి నేలలు ఎక్కువగా బంకమట్టితో ఉండి తేమను నిల్వ ఉంచుకొనే శక్తి కలిగి ఉంటాయి.



**23. తెలంగాణ రాష్ట్రంలో లేనటువంటి టైగరు రిజర్వు ఏది?**

1. నాగార్జున సాగర్ టైగర్ రిజర్వు
2. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్
3. శ్రీశైలం టైగర్ రిజర్వు
4. కవ్వాల్ టైగర్ రిజర్వు

జవాబు : 03

వివరణ : 1. నాగార్జున సాగర్ టైగర్ రిజర్వు నల్గొండ జిల్లాలో ఉన్నది.

2. అమ్రాబాద్ టైగర్ రిజర్వు నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉన్నది.

3. శ్రీశైలం టైగర్ రిజర్వు కర్నూల్‌లో ఉన్నది.

4. కవ్వాల్ టైగర్ రిజర్వు మంచిర్యాల జిల్లాలో ఉన్నది.

**24. క్రింది వాటిని జతపరుచుము**

అటవి ఉత్పత్తి　　జిల్లా

1. రూసా గడ్డి　　ఎ. మెదక్
2. కాగితం – రేయాన్　　బి. నల్గొండ
3. తాటిచెట్లు　　సి. ఆదిలాబాద్
4. గంధపు చెట్లు　　డి. నిజామాబాద్

1. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
2. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
3. 1–బి, 2–డి, 3–ఎ, 4–సి
4. 1–సి, 2–ఎ, 3–బి, 4–డి

జవాబు : 01

వివరణ : 1. రూసాగడ్డి (సుగంధ నూనె తయారికి) నిజామాబాద్‌లో లభిస్తుంది.

2. ఆదిలాబాద్‌లో లభించే గడ్డిని కాగితం–రేయాన్‌ను తయారుచేస్తారు.

3. తాటిచెట్లు నల్గొండ, మహబూబ్‌నగర్ ప్రాంతాలలో ఎక్కువగా ఉండి వీటి ద్వారా కల్లు ఉత్పత్తి జరుగుతుంది.

4. గంధపుచెట్లు నుండి నూనెను తయారుచేసి మందులలోనూ, సుగంధ ద్రవ్యాలలోనూ ఉపయోగిస్తారు. ఇవి మెదక్ జిల్లాలో ఉన్నాయి.

**25. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత నిర్మించిన తొలి ప్రాజెక్టు ఏది?**

1. కాళేశ్వరం ప్రాజెక్టు　　2. శ్రీ సీతారామ ప్రాజెక్టు
3. సక్కలగండి ప్రాజెక్టు　　4. భక్తరామదాసు ప్రాజెక్టు

జవాబు : 04

వివరణ : 1. కాళేశ్వరం ప్రాజెక్టు 2016 మే 22న భూమి పూజ చేసారు.

2. శ్రీ సీతారామ ప్రాజెక్టును 2021 మార్చి చివరి నాటికి పూర్తి చేయాలని నీటి పారుదల శాఖ ఆదేశించింది.

3. సక్కలగండి ప్రాజెక్టు 2015 జులై 12న నల్గొండ జిల్లాలో శంకుస్థాపన చేసారు.

4. భక్తరామదాసు ప్రాజెక్టు 2015 జనవరి 31 నుండి 2017 జనవరి 31 వరకు ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసారు.

**26. క్రింది వాటిని పరిశీలించి సరైన దానిని గుర్తించుము.**

**ప్రతిపాదన (ఎ) : గోదావరి నది వలన పాపికొండల్లో బైసన్ గార్జెస్ ఏర్పరుస్తుంది.**

**కారణం (ఆర్) : 'వి' ఆకారపు లోయలనే గార్జెస్ అని పిలుస్తారు.**

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

జవాబు : 01

వివరణ : గోదావరి నది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాపికొండలు వద్ద బైసన్ గార్జ్‌ని ఏర్పరుస్తుంది. 'వి' ఆకారపు లోయలనే గార్జెస్ అంటారు.

**27. క్రింది వానిలో సరైన అంశాలను గుర్తించండి?**

ఎ. తెలంగాణలో అత్యధిక ఉష్ణోగ్రత రామగుండం.

బి. వేసవికాలంలో సూర్యకిరణాలు నిటారుగా పడి ఎక్కువ వేడిని ఇస్తాయి.

సి. రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే నెల మే.

డి. వేసవికాలంలో సంవహన వర్షపు జల్లులు సంభవిస్తాయి.

1. ఎ మరియు బి　　2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి　　4. ఎ,బి,సి,డి

జవాబు : 04

వివరణ : అత్యధిక వార్షిక సగటు ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతాలు రామగుండం, భద్రాచలం. రాష్ట్ర భూభాగం ఖండాతర్గత శీతోష్ణస్థితి విస్తరించి ఉంది. దైనందిత ఉష్ణోగ్రత వ్యత్యాసాలు ఉంటాయి. క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడి ఉరుములు, మెరుపులు వడగండ్లతో కూడిన సంవహన వర్షపు జల్లులు సంభవిస్తాయి.

**28. రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైన శిఖరం ఏది ? ఏయే కొండలలో ఉంది?**

1. మహబూబా ఘాట్ – నిర్మల్ గుట్టలు
2. ధోలి గుట్ట – పాండవుల గుహలు
3. లక్ష్మీ దేవరపల్లి కొండలు – బూజు గుట్టలు
4. సీతమ్మ కొండ – చింతపల్లి కొండలు

జవాబు : 02

(మిగతా 11వ పేజీలో.....)



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# రామోజీరావు మృతి తెలుగు ప్రజలకు తీరని లోటు



- టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో రామోజీరావు చిత్రపటానికి నివాళులు
- రామోజీరావు కుటుంబానికి సానుభూతి తెలియజేసిన టీడీపీ నాయకులు

మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్ : తెలుగు ప్రజల జీవితాల్లో అత్యంత ప్రభావవంతమైన ముద్రవేసిన రామోజీరావు తెలుగు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య అన్నారు. టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో శనివారం రామోజీరావు చిత్రపటానికి టీడీపీ నాయకులు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రామోజీరావు కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య మాట్లాడుతూ మంచి దార్శికుని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి పత్రికారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. రామోజీఫిల్మ్ సిటీ ప్రపంచంలోనే గర్వంగా చెప్పుకునే మన తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అతి పెద్ద స్టూడియో అని చెప్పారు. వివిధ ఛానల్స్, మార్గదర్శి, ప్రియా ఫుడ్స్ ఇలా ఎన్నో సంస్థల ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పించారన్నారు. మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు మాట్లాడుతూ వ్యాపారవేత్తగా, మీడియా వ్యవస్థాపకుడిగా, చలనచిత్ర నిర్మాతగా, రామోజీరావు సేవలు అనిర్వచనీయమన్నారు. రామోజీరావు అంచెలంచెలుగా ఎదిగి ఎంతో మందికి జీవనోపాధి కల్పించారని అన్నారు. పత్రికను మారుమూల గ్రామాలకు సైతం చేర్చి స్థానిక వార్తలకు ప్రాధాన్యం కల్పించారని కొనియాడారు. ఆయన మరణం ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు తీరని లోటని అన్నారు. నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు మాట్లాడుతూ పత్రికా రంగం ద్వారా ప్రజలకు సామాజిక న్యాయం చేసేందుకు కృషి చేసిన గొప్ప వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఎంతో మందికి స్ఫూర్తిదాయకమన్నారు. పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ మాట్లాడుతూ రామోజీరావు తెలుగు భాష, జర్నలిజానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. 88ఏళ్ల వయస్సులోనూ క్రమశిక్షణ, నిబద్ధత, సమయపాలన నడుచుకునే వారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పేరం శ్రీనివాసరావు, రంగిశెట్టి బాబి, బుల్లా కోటి, మల్లెల నాగయ్య, పొన్నెగంటి పూర్ణచంద్రరావు, షేక్ నజీర్, తాడిబోయిన మహేష్, మునగపాటి ప్రసన్న వెంకటేశ్వరరావు, తాడిబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాబోయ్ బియ్యం కొనలేం...!!

(మొదటి పేజీ తరువాయి)

వచ్చి గుంటూరు జిల్లాలోని కృష్ణా డెల్టా ఆయకట్టు పరిధిలో విస్తారంగా పండిన సన్నరకాల ధాన్యం కొనుగోలు చేసి తీసుకెళ్లిపోయారు. ఇక్కడి మిల్లర్లు కూడా ఎక్కువగా నిల్వ చేయడానికి ఆసక్తి చూపలేదు. పల్నాడులో పెద్ద రైతులు ధాన్యాన్ని గోదాముల్లో, డెల్టాలో పురులలో నిల్వ చేసేవారు. ఈఏడాది నిల్వచేసిన రైతుల సంఖ్య బాగా తగ్గింది. దీనికితోడు ఖరీఫ్ సీజన్ పంట కోత సమయంలో వచ్చిన వర్షాల వల్ల ధాన్యం నాణ్యత దెబ్బతింది. దీంతో రైతులు అప్పట్లో అమ్ముకోవడానికే మొగ్గుచూపారు. రబీ సీజన్‌లో పల్నాడు జిల్లాలో పరిమితంగా వచ్చిన ధాన్యాన్ని తెలంగాణ వ్యాపారులు ఎక్కువగా కొనుగోలు చేసి తీసుకెళ్లారు. దీంతో గత మూడు నెలలుగా ఇక్కడ ధరలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో ఇప్పుడిప్పుడే కోతలు మొదలయ్యాయి. అక్కడి ధాన్యాన్ని తమిళనాడు, తెలంగాణ వ్యాపారులు కొనుగోలు చేసి తీసుకెళ్లడానికి సిద్ధమయ్యారు. అక్టోబరు చివరి నాటికి తెలంగాణలో ధాన్యం మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉంది. సాగర్ కాలువల కింద ఈసారి నీటి కొరతతో వరి సాగు బాగా తగ్గిపోయింది. గతంలో మాదిరి బోరుబావుల కింద మాత్రమే సాగులోకి వచ్చింది. డెల్టాలోనూ ఈసారి కొంత వరకు వరి సాగు విస్తీర్ణం తగ్గిందని వ్యవసాయ శాఖ అధికారుల లెక్కల బట్టి తెలుస్తుంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బియ్యం ధరలు మరింత పెరుగుతాయని వ్యాపారులు అంచనా వేస్తున్నారు.

**పాత బియ్యం పేరుతో మోసం**

పెరుగుతుండటంతో కొందరు వ్యాపారులు కొనుగోలుదారులను మోసం చేస్తున్నారు. ప్రజలు ఎక్కువగా పాత బియ్యం తినడానికి ఇష్టపడటంతో కొత్త బియ్యంలో కొంత పాత బియ్యం కలిపి మొత్తం పాత బియ్యం బస్తాలు అని అమ్మేస్తున్నారు. పాత, కొత్త బియ్యానికి కిలోకు రూ.5 వరకు తేడా ఉండటంతో కొందరు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. మార్కెట్‌లో వివిధ బ్రాండ్ల పేరుతో విక్రయిస్తున్న బియ్యంలోనూ కల్తీలు జరుగుతున్నాయి. రేషన్ బియ్యం పాలిష్ చేసి కొన్ని సన్నరకాల బియ్యంలో కలిపి విక్రయిస్తున్నారు. మిల్లు నుంచి బియ్యం బస్తాలు కొనుగోలు చేసే వ్యాపారులు కొందరు తూకంలోనూ తేడా చేస్తున్నారు. మొత్తం మీద బియ్యం ధరలు పెరగడంతో మోసాలు సైతం పెరుగుతున్నందున కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మెడికల్ వ్యాపారుల దందా

(మొదటి పేజీ తరువాయి)

ఇక అంతే.. ఆ దోపిడీకి అంతే ఉండదు.. పావలా టాబ్లెట్‌ను ఏ మాత్రం బెరుకు.. భయం లేకుండా రూ.10లకు అమ్మేస్తారు.. ఎందుకంటే ప్రతి టాబ్లెట్‌పై ధర ఉండదు.. ధర ఉన్న టాబ్లెట్లు ఇవ్వరు. మొత్తం 10 టాబ్లెట్స్‌కు కలిపి ఒక చోటే ఎమ్మార్పీ ?ధర ఉంటుంది. ఆ ధర లేకుండా మందులు కట్ చేసి అమ్మేస్తారు. దీంతో కొనుగోలుదారుడికి అసలు ధర ఎంతనేది తెలియదు. ఏదోఇచ్చారువేసుకున్నాం.. తగ్గింది కదా ఇక చాల్లే అని వదిలేస్తాడు. అసలు దోపిడీ అంతా ఇక్కడే జరుగుతోంది. నేడు రోగి రోగంతో కాదు.. మందులు కొనలేకచచ్చిపోతున్నాడు.. ఇదీ ఒక సీనియర్ డాక్టర్ చెప్పిన మాట..ఇది ముమ్మాటికి నిజం.. ఎందుకంటే మెడికల్ షాపుల మాయాజాలం అంతా ఇంతా కాదు.. రోగులను జలగల్లా పట్టి పీడించేస్తున్నారు.. ఏదైనా దీర్ఘకాలిక రోగం వచ్చిందా సామాన్యుడి బతుకు అంతే.. నెలవారీ చింతే.. మందులు కొనలేక.. మెడికల్ షాపు వద్ద బిల్లు కట్టలేకలబోదిబోమంటాడు.. మందు వేసేకోక పోతే ప్రాణాలు పోతాయ్.. అలాగని మందులు కొంటే ఇంట్లో గడవదు.. చివరకు చాలా మంది ప్రాణాలనే బలిపెడుతున్నారు. జిల్లాలోని గ్రామాల నుంచి పట్టణాల వరకు ప్రతి చోట కొంత మంది మెడికల్ షాపుల యజమానులు రోగులను అడ్డదారిన దోచేస్తు న్నారు. వాడే మందులపై అవగాహన లేక పోవడాన్ని మెడికల్ మాఫియా అలుసుగాతీసుకుంటుంది. దీం తో సామాన్యుల, మధ్య తర గతి నుంచి దోపిడీకితెగబడుతున్నారు. గుంటూరు, తెనాలి, పొన్నూరు, చిలకలూరిపేట, సత్తెనపల్లి. బాపట్ల పట్టణాలతో పాటు పలు గ్రామాలు, మండల కేంద్రాల పరిధిలోని మెడికల్ షాపుల యజమానులు కొందరు ప్రజల బలహీన తలను అడ్డం పెట్టుకుని మెడికల్ మాఫి యాగా విజృంభించారు. మెడికల్ షాపుల వ్యాపారం లాభసాటిగా ఉండ దంతో విచ్చల విడిగా వెలుస్తున్నాయి. ఒక్క గుంటూరు నగరంలో సుమారు 400, నరసరావుపేటలో 200లకు పైగా షాపులు ఉంటాయి. దీంతోపాటు , ఉమ్మడి జిల్లాలో మిగిలిన మండలాల్లో 100, ఇక డెల్టా లోని అన్ని మండలాల్లో పరిశీలిస్తే ప్రతిమండలంలో సుమారు 10 పది నుంచి 15 వరకు, మెడికల్ షాపులు ఉంటాయి. ఎంత లేదన్నా మైనర్ గ్రామానికి రెండు చొప్పున ఉం టాయి. అయినా ఎవరి వ్యాపా రం వాళ్లది.ఎందుకంటే కొంత మంది ఆర్ఎంపీ డాక్టర్లను అడ్డం పెట్టుకుని వ్యాపారం చేస్తారు. మరి కొన్ని చోట్ల ఏకంగా ఆర్ఎంపీ డాక్టర్లే మెడికల్ షాపులు పెడుతున్నారు.

**జనరిక్.. మందుల జాడ ఎక్కడ?**

ముందుల షాపుల్లో మోసాలుఇంతింతికాదయా.. ఇది నిజం. డాక్టర్లు రోగికి రాసే నాలుగు రకాల మందుల్లోను రెండు రకాల మందులు మాత్రమే బ్రాండెడ్ కంపెనీలవి ఇచ్చి మిగిలిన రెండు మందులు జనరిక్ మందులను అంట కట్టేస్తున్నారు. ఎందుకంటే ధరలో వ్యత్యాసమే కారణం. బ్రాండెడ్ కంపెనీకి చెందిన రక్తపోటును తగ్గించే 15 టాబ్లెట్ల షీటు ఎంఆర్‌పీ రూ.346లు ఉండగా అదే జనరిక్ మందులు 15 టాబ్లెట్లు ఎంఆర్‌పీ రూ.300లు ఉంటుంది. ఇది ప్రభుత్వం జనరిక్ పేరుతో రూ.150లకే మెడికల్ ఏజెన్సీలకు సరఫరా చేస్తూ అదే ధరకు విక్రయించాలని ఆదే శాలు జారీ చేసింది. మెడికల్ షాపు యజమాని ఎంఆర్‌పీ రూ.300లకు విక్రయి స్తాడు.అంటే ఆ ఒక్క షీట్‌లోనే రూ.150 లాభం అన్నమాట.. ఇలా కొందరు మెడికల్ షాపుల యజమానులు జనరిక్ మెడి సిన్ అడ్డం పెట్టుకుని దోచేస్తు న్నారు. ప్రజలకు ఏది జనరిక్ ఏది బ్రాండెడ్ తెలి యక పోవడంతో దోపిడీకితెగబడుతున్నారు. మరో పక్క ఇంటిం టికి తిరిగి వైద్యం చేసే ఆర్ఎంపీలు, పీఎంపీలు కొందరు ఈ జనరిక్ మెడిసిన్‌ను పరిమితికి మించి కొనుగోలు చేసి మధ్య,పేద వర్గాలకు ఖరీదైన మందుల పేరు తో విక్రయిం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో గతంలో అధికారులు తనిఖీ చేసి కొంతమంది పీఎంపీ వైద్యులు,ఆర్ ఎంపీల వద్ద సుమారు రూ. లక్ష విలువైన రెండు వందల రకాల ఔషధాలను స్వాధీనం చేసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి కొన్ని మెడికల్ షాపుల్లో పనికిమాలిన రెండో రకం మందులు ఉన్న సంగతి డ్రగ్స్ అధికారులకు తెలిసినా లంచాలు గుంజి వదిలేస్తున్నట్లు సమాచారం. కొన్ని మెడికల్ షాపుల్లో వారు విక్రయించే మందులకు సంబంధించి సరైన ధ్రువపత్రాలు లేకపోవడం పరిమితికి మించి మందులు నిల్వ ఉండడంతో అప్పుడప్పుడు నామ్ కే నాస్తిగా.కేసు లు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారు. సిబ్బంది కొరతను బూచిగా చూపి మెడికల్ షాపుల్లో అధికారులు తనిఖీలు చేయడం లేదు...మందుల వ్యాపారం కరోనా ముందు.. కరోనా తర్వాత అని చూడాలి.. ఎందుకంటే కరోనా తర్వాత చిన్న చిన్న మెడికల్ షాపుల వాళ్లు కూడాకోటీశ్వరు లైపోయారు.. ఎందుకంటే తల పోటు వస్తే మెడిసిన్.. జ్వరం వస్తే మెడిసిన్.. జలుబు చేస్తే మెడిసిన్.. కరోనా భయం కారణంగా మందులు వాడని వాళ్లు లేరంటే అతిశయోక్తి కాదు.దీనికి ఇదే ఉదా హరణం..కరోనాకు ముందు జిల్లాలోని ఒక గ్రామానికి చెందిన వ్యక్తి రూ. 50 వేలు అప్పు చేసి మెడికల్ షాపు పెట్టాడట. కరోనా రెండేళ్లు ముగిసేసరికి రూ. 50 లక్షల ప్రాఫిట్‌లోకి వచ్చేశాడట.. ఈ ఒక్క ఉదాహరణ చాలు.. మెడికల్ షాపుల వ్యాపారం ఎంత లాభసాటి అనేది. మరో పక్క ఔషధ నియంత్రణ శాఖ (డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్) ప్రభుత్వ నిబంధనల ప్రకారం మందుల షాపులపై నిత్యం తనిఖీలు చేయాలి. జిల్లాల విభజన తరువాత ఎక్కడా తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. దీంతో మెడికల్ వ్యాపారం విచ్చలవిడిగా సాగిపోతోంది.

# రామోజీరావు మరణం తెలుగుజాతికి తీరనిలోటు




తాడికొండ మేజర్ న్యూస్ : నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ గ్రామంలోని అమరావతి రాజధాని దీక్ష శిబిరం వద్ద ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు మరణానికి చింతిస్తూ నివాళులు అర్పించిన అమరావతి రాజధాని రైతులు రైతు కూలీలు మహిళలు. ఈ సందర్భంగా రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ బండ్ల కోటేశ్వరావు మాట్లాడుతూ ప్రపంచంలో తెలుగు జాతికి గుర్తింపు తెచ్చిన మహనీయులలో రామోజీరావు ఒకరిని పేర్కొన్నారు సాధారణ స్థాయి నుంచి కష్టపడి పని చేసి అనేక వేల మందికి ఉపాధి కల్పించిన స్థాయికి ఎదిగారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధనేకుల హరిబాబు, ఉండవల్లి రాజేష్, చింతలలంక నాంచారయ్య, రెడ్డి వెంకట్రావు, షేక్ రఫీ, అనిషా, కాసింశెట్టి సదా, జొన్నలగడ్డ కోటేశ్వరావు, ఎర్ర నరసింహారావు, పెద్ది తిరుపతిరావు, పెద్ది కోటేశ్వరరావు, దనేకల నాగేశ్వరరావు, వెంపరాల రమేష్, కన్నుర్తి రంగారావు, నీరుకొండ పెద్దబ్బాయి, కంతేటి అంజయ్య, త్రిపురనేని అప్పారావు, మొవ్వ రవి తదితరులు పాల్గొన్నారు.

## 11న ఆచార్య దేపూరు భారతికి సీహెచ్ సాంబయ్య స్మారక పురస్కారం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై ఆత్మీయ ఆర్ట్స్ థియేటర్, సిహెచ్. సాంబయ్య స్మారక పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో 15వ వార్షికోత్సవం సాంబయ్య 30 వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 11న శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, దేపూరు భారతి కి విద్యాదాత సీహెచ్. సాంబయ్య స్మారక అవార్డుతో సత్కరించనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సీహెచ్. భాస్కరరావు తెలిపారు. సభలో ఇటీవల వెలువడిన పదోవ తరగతి పరిక్షా ఫలితాలలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థిని ఆకుల వెంకట నాగసాయి మనస్వికి 10వేల నగదు పురస్కారంతో ఆత్మీయ సత్కారం సభానంతరం నాట్యాచారిణి లేఖ్యాభరణిచే నృత్యప్రదర్శన జరుగుతుందన్నారు.

# శైవక్షేత్రంలో వెండి పాదుకుల అపహరణ



**తుళ్లూరు మేజర్ న్యూస్ :** రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం శైవ క్షేత్రంలో శుక్రవారం రాత్రి వెండి పాదుకలు అపహరణకు గురయ్యాయి.శైవ క్షేత్ర పీఠాధిపతి శివ స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు. తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ శైవ క్షేత్ర పీఠాన్ని సందర్శించి తక్షణమే నిందితులను అరెస్టు చేయాలని అధికారులను ఆదేశించారు. దేవాలయాల్లో ఇలాంటి సంఘటనలు జరగటం దురదృష్టకరమన్నారు. శాంతి పద్ధతులను పరిరక్షించే విధంగా పోలీసులు అనునిత్యం పనిచేయాలని ఆదేశించారు. రాజధాని ప్రాంత ఎమ్మెల్యేగా తొలిసారిగా ఆయన దేవాలయానికి విచ్చేసి శివ స్వామి దీవెనలను పొందారు. రాజధాని ప్రాంతం అజరామమై వెలుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అమరావతి శంకుస్థాపన జరిగిందని పూర్తిచేసే బాధ్యత కూడా ఆయనదేనని ఆ విధంగా దేవుడు రాష్ట్ర ప్రజలకు వరాన్ని అందించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దనేకుల వెంకట సుబ్బారావు టిడిపి నేతలు కొండెపాటి సతీష్ చంద్ర బెల్లంకొండ నరసింహారావు దళిత జేఏసీ నేత చిలక బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గౌరీ విశ్వేశ్వరస్వామి కళ్యాణం



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక బ్రాడీపేట 2/7 శ్రీ గౌరీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో స్వామి జన్మనక్షత్రం ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని శనివారం స్వామి కళ్యాణం వైభవంగా జరిగింది. మూలవిరాట్‌కు మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వార్చన, అలంకరణ జరిగాయి. వేదపండితులు విశ్వేశ్వరశర్మ ఆధ్వర్యంలో కె. దినేష్ రాఘవేంద్ర, జ్యోత్స దంపతులచే స్వామి ఉత్సవమూర్తులకు కళ్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో వేదపండితులు జంధ్యాల సుబ్రహ్మణ్యశర్మ, మల్లిఖార్జునశర్మ అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతి బాధాకరం : మాజీ ఎంపీ రాయపాటి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** సమాజ జాగృతిలో , సమాజ సేవలో రామోజీ గ్రూప్ అధినేత రామోజీరావు కృషి చిరస్మరణీయం అని, ఆయన నిజాయితీ నిబద్ధత ప్రతి ఒక్కరికి మార్గదర్శకం అని రామోజీరావు ప్రారంభించిన అన్ని రంగాల్లో విజయ బావుటా ఎగరవేస్తూ ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటుగా భారతదేశ ప్రజల గుండెల్లో ఒక సుస్థిర స్థానాన్ని ఏర్పరుచుకున్న రామోజీరావు ఆకస్మిక మృతి బాధాకరమని మాజీ పార్లమెంట్ సభ్యులు రాయపాటి సాంబశివరావు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ఇరువురు సంయుక్తంగా ఒక ప్రకటనలో సంతాపాన్ని తెలియజేశారు. ఇటీవల జరిగిన కేరళ వరద బాధితుల సహాయార్థం ఈనాడు సహాయ నిధికి ఐదు లక్షల రూపాయల విరాళాన్ని రామోజీరావుకు అందించడం జరిగిందని రాయపాటి సాంబశివరావు పేర్కొంటూ రామోజీరావు తో తనకున్న సంబంధాన్ని గుర్తుచేసుకొని ...రామోజీరావు మృతి పట్ల ఆయన కొంత బాధకు లోనయ్యారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## అలరించిన సంగీత కదంబ కార్యక్రమం

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై త్యాగరాజ స్వరభారతి సంగీత సభ ఆధ్వర్యంలో శనివారం జరిగిన సంగీత కదంబ కార్యక్రమం ప్రేక్షకులను ఆకట్టుకుంది. తొలుత ఆలయకమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దెందుకూరి లలితా రాజ్యలక్ష్మీ, బొల్లవరపు రోహిత, బొల్లవరపు సాయి అనుజ్ఞ, అమోలిక వీరబ్రహ్మ లు తమ గాత్రధారణలో పలువురు వాగ్గేయకారుల కీర్తనలను శ్రావ్యంగా ఆలపించారు. వీణపై కొమాండూరి వెంకట అనంతశయనం, మృదంగంపై తిరునగరం ప్రభాకర్ రావు, తబలపై పాలుట్ల బాలాజి వాయిద్య సహకారం అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో దెందుకూరి శ్రీరామమూర్తి, బి.వి.యన్. మల్లేశ్వరరావు, సాయి రాఘవేంద్ర వీరబ్రహ్మ, సుభాషిణి దంపతులు పాల్గొని విద్యార్థులకు ఆశీస్సులను అందజేసి సత్కరించారు.

# పార్టీ నేతలకు ధన్యవాదాలు తెలిపిన గళ్ళా మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలిపించటం కోసం కృషి చేసిన పార్టీ ముఖ్య నేతలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి వారిని స్వయంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. శనివారం మాజీ మంత్రివర్యులు సత్తెనపల్లి శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణను,జోన్ 5 టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నానీ) ను మర్యాద పూర్వకంగా కలిసి, ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలు మనకు భారీ మెజారిటీని కట్టబెట్టి గౌరవించారని,వారి ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసే విధముగా పనిచేయాలని కోరారు.



# రామోజీరావు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం

**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, పత్రిక, టీవీ, సినిమా రంగాల్లో తనదైన ముద్రవేసి తెలుగువారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపచేసిన వ్యక్తి చెరుకూరి రామోజీరావు . సామాన్య కుటుంబంలో జన్మించి క్రమశిక్షణతో అంచెలంచెలుగా ఎదిగిన రామోజీరావు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం అన్నారు. ఈనాడు గ్రూపు సంస్థల ద్వారా లక్షలాది మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించారన్నారు. ఈనాడు పత్రిక స్థాపన ద్వారా మీడియా రంగంలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారన్నారు. రామోజీరావు మృతి తెలుగువారికి తీరని లోటని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు, ఈ కార్యక్రమంలో పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రామోజీ రావుకి ఘనంగా నివాళి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు గారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ.. వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పిస్తున్న గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి గారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఈనాడు అధినేత రామోజీరావు మరణంపై గల్లా మాధవి దిగ్భ్రాంతి కలిగించింది. రామోజీరావు ఇక లేరనే వార్త ఆవేదన కలిగించింది, పత్రికారంగంలో ఎన్నో మార్పులు తీసుకు వచ్చారు. జర్నలిజానికి, అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని చేసి చూపించారు. వాస్తవాలను సమాజానికి అందిస్తూ ఎనలేని సేవలు చేశారు. అట్టడుగు ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచారు. పేదల సంక్షేమం కోసం అక్షరాన్ని ఆయుధంగా మలిచారని కొనియాడారు. రామోజీరావు పార్థివ దేహానికి నివాళ్లర్పించటానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి హైదరాబాద్ తరలివెళ్లారు.



# రాక్షస పాలనను అంతం చేశారు: బొబ్బిలి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజలు గత ఐదేళ్లుగా సాగుతున్న వైసిపి రాక్షస పాలనను ఓటు అనే ఆయుధంతో అంతం చేశారని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బొబ్బిలి రామారావు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వై నాట్ 175 అన్న జగన్ మోహన్ రెడ్డికి ప్రజలు బ్రహ్మాండమైన తీర్పుతో బుద్ధి చెప్పారు. అవినీతి, అరాచక పాలన సాగించిన వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొట్టారని అన్నారు. 151 మధ్యలో 5 తీసేశారంటే ప్రజలు ఎంత కసిగా ఉన్నారో అర్థమవుతుంది. వైసిపి ఎమ్మెల్యేలు, మంత్రులు మాట్లాడిన బూతులు, భాష... వాళ్ళు చేసిన అవినీతి, అరాచకాలకు తిరుగుబాటుగా ఓటు వేసిన రాష్ట్ర ప్రజలందరికి కృతజ్ఞతలు




తెలిపారు. వైకాపా ఐదేళ్ల రాక్షస పాలనలో దాడులు, దౌర్జన్యాలు, కక్షపూరిత చర్యలు చేపట్టిన వైకాపా నాయకులు... నేడు తెదేపా నేతలు దాడులు చేస్తున్నారని పేర్ని నాని గవర్నర్ కి ఫిర్యాదు చేయడం హాస్యాస్పదమన్నారు. రౌడీయిజానికి కేర్ ఆఫ్ అడ్రస్ వైకాపా పార్టీ... రౌడీలందరిని మీదగ్గర పెట్టుకొని రౌడీయిజం ఎరగమన్నట్లుగా టిడిపి నేతలు రౌడీయిజం చేస్తున్నారనడం సిగ్గుమాలిన చర్య. మరలా మా ప్రభుత్వం వస్తే ఇంతకన్నా ఎక్కువగా దాడులు చేస్తామని పేర్ని నాని చెప్పడం... నీ గూండాగిరికి నిదర్శనం... వైసిపికి రాష్ట్ర ప్రజలు శాశ్వత సమాధి కట్టారు... మరలా అధికారంలోకి వస్తామనుకోవడం మీ భ్రమ... అవివేకమన్నారు. అధికారమదంతో పేట్రేగిన వైసిపి గూండా మాజీమంత్రులు, నాయకులు పేర్లు మార్చుకుంటారో.. రాజకీయ సన్యాసం తీసుకుంటారో... జగన్ రెడ్డితో కలిసి జైలుకెళ్తారో మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం. చంద్రబాబు ప్రజాగళం సభలు, పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలు, నారా లోకేష్ యువగళం, భువనమ్మ నిజం గెలవాలి, బాలయ్య బాబు ప్రజా చైతన్య యాత్రలతో వైకాపా రాక్షస పాలనకు ముగింపు పలికి కూటమికి విజయాన్ని ఇచ్చాయి. మన రాష్ట్రానికి స్వర్ణయుగం వచ్చింది.. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఏపి అభివృద్ధిపథంలో పరిగెడుతుందని తెలిపారు. సమావేశంలో టిడిపి జిల్లా నాయకులు వల్లంశెట్టి వీరయ్య, ఘంటసాల సోమశేఖర్, వీరిశెట్టి జగన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర శిల్పి రామోజీ కి ఘన నివాళి







పెదకూరపాడు, మేజర్‌న్యూస్

ఈనాడు సంస్థల అధినేత పద్మవిభూషణ్ రామోజీరావు మరణం అత్యంత బాధాకరం అని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారు, రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం మద్దిరాల గంగాధర్ మాట్లాడుతూ ..రామోజీరావు తెలుగు జాతి కి ఒక వెలుగు దివిటి లాగా ,నిరంకుశ పాలకులపై తన ఈనాడు పత్రిక ఈటీవీ ద్వారా ప్రజలను చైతన్య పరిచారని గంగాధర్ అన్నారు.రామోజీరావు జీవితం ఈనాటి యువతకు ఆదర్శం అని ఆయన అన్నారు,తెలుగు జాతి ఉన్నంతవరకు రామోజీరావు గారి పేరు చిరస్థాయిగా నిలిచి పోతుందనీ మద్దిరాల గంగాధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో తుపాకుల పెద్ద కేశవులు కూరపాటి రఘురామయ్య కొలిపాక గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

**పోరాట యోధుడు రామోజీరావు: పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు కోటా నాగ సుధీర్**

ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసి అమరులైన ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు సంతాప సభ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అక్షరాన్ని ఆయుధంగా మలిచి సామాన్య ప్రజల గొంతుకగా నిలిచిన ధీరోదాతుడు రామోజీరావు అని వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు తొలుత రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఈనాడు పత్రికతో సుదీర్ఘకాలం అనుబంధం ఉన్న పాఠకులు పాలడుగు వెంకటేశ్వర్లు, పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు కోటా నాగ సుధీర్, పల్నాడు జిల్లా టిడిపి క్రిస్టియన్ అధ్యక్షులు మల్లవరపు అనీల్ కుమార్,తిరుమల కొండ గురువయ్య, ఉండవల్లి రంగబాబు, కనుమూరి నరసింహా రావు, కొండేపి శ్రీనివాసరావు,గార్లపాడు వెంకటేశ్వర్లు, కె . ఎల్. రావు,బొప్పన శ్రీకాంత్ ,ఒంటి పులి శ్రీనివాసరావు, గడగట్టు రామారావు మరియు ఎంపీ కార్యాలయ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**రామోజీరావు కి ఘన నివాళి: ఏపీయూడబ్ల్యూజే**

మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్: మాచర్ల నియోజకవర్గ ఏపీయూడబ్ల్యూజే సభ్యులు రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీయుడబ్ల్యూజే అధ్యక్షుడు కొత్త మాసు శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ ఈనాడు గ్రూప్స్ సంస్థ అధినేత రామోజీరావు మరణం ఎంతో బాధాకరమని , ఆయన లేని లోటు తీర్చలేనిది అని, పత్రికా రంగానికి, సినీ రంగానికి ఆయన ఎంతో సేవ చేశారని ఆయన జీవితం అందరికీ ఆదర్శం అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మ శాంతి కోసం సభ్యులందరూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు శ్రీరామ్మూర్తి ఉపాధ్యక్షుడు శేషు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అక్షర యోధుడు ఈనాడు రామోజీరావుకి ఘన నివాళి

### జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: రామోజీరావు తెలుగు జాతి అన్నర్వించదగ్గ మేరునగధీరుడు..అక్షర ఆదిత్యుడిగా పత్రికా రంగంలో ఉన్నత విలువలను పెంచిన.. పంచిన యోధుడని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అభివర్ణించారు.ఈనాడు అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్త, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత మృతి పట్ల రామోజీరావు మృతి పట్ల బాలాజి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఒక ప్రకటన చేస్తూ తెలుగు జర్నలిజానికి విశ్వసనీయత, తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తెలుగు పత్రికా, మీడియా రంగానికి రామోజీరావు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదన్నారు. ప్రజా పక్షం వహిస్తూ వాస్తవాలను వెల్లడిస్తూ, జన చైతన్యాన్ని కలిగించారని,. వర్తమాన రాజకీయాలపై, పాలన తీరుతెన్నులపై నిష్కర్షగా వార్తలను అందించడమే కాదు... ఆ వార్తలను ఉషోదయానికి ముందే పాఠకుడికి చేరేలా వ్యవస్థను ఏర్పాటు చేయడం రామో జీరావు దక్షతను తెలియజేసిందని పేర్కొన్నారు. ఆయన. ప్రజా ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచారని, ప్రజల పక్షాన నిలిచి పోరాడిన అక్షరయోధుడని కొనియాడారు. తెలుగు పత్రికా, మీడియా రంగానికి రామోజీరావు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## ఎటువంటి లాభాపేక్ష లేకుండా సమాజానికి సేవలందిస్తున్న జన చైతన్య సమితి





పెదకూరపాడు, మేజర్‌న్యూస్

ఎటువంటి లాభా పేక్ష లేకుండా సమాజానికి సేవలు అందిస్తున్న జన చైతన్య సమితి నిర్వాహకులు అభినందనీయులని పెదకూరపాడు సబ్ ఇన్స్పెక్టర్ విప్పర్ల వెంకట్రావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో వెల్ఫేర్ అసిస్టెంట్ యరదేశి వీరస్వామి, కోటప్పకొండ శాలివాహన అన్నదానసత్రం ఉపాధ్యక్షులు మోదుగుల చంద్ర శేఖర్ ల సహకారముతో శనివారం ఉచిత మజ్జిగ పంపిణీని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై వెంకట్రావు మాట్లాడుతూ మార్చి నెల నుండి జన చైతన్య సమితి చలివేంద్రం ఏర్పాటు చేసి వేలాది మం దికి తాగునీరు అందిస్తున్నారని తాగునీటితోపాటు దాతల సహకారంతో మజ్జిగ,ద్రాక్ష ,నిమ్మరసం, ఆరంజ్ వంటి పానీయాలు ఇస్తూ అందరికి మార్గదర్శకంగా ఉన్నారన్నారు.ఇలాంటి సేవా కార్యక్ర మాలకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాంజీ నాయక్,జనచైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు,కార్యదర్శి తుళ్లూరి సాంబశివ రావు,నిర్వా హకులు కొర్రపాటి వెంకటేశ్వర్లు,వెలితోటి అనిల్ కుమార్, షేక్ లియా కత్ ఆలీ,గుడిపూడి బ్రహ్మానాయుడు,సొంగా జయ కృష్ణ,తది తరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెయ్యి మందికి మజ్జిగను పంపిణీ చేశారు.

## కూటమి విజయం దేవుడు ముందే రాసిపెట్టిన నిర్ణయం: జీవీ





వినుకొండ, మేజర్‌న్యూస్

రాష్ట్రంలో కూటమి ప్రభంజనం వెనక ప్రజావిప్లవం తో పాటు దైవబలం ఎంతో ఉందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు.సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించిన తరువాత సతీమణి లీలావతి,మాజీ ఎమ్మెల్యే మక్కిన మల్లికార్జునరావు తో కలిసి కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామిని శనివారం దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న వారికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికి దర్శనం చేయించారు.వేద పండితులు వేద ఆశీర్వచ నాలు అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅయిదేళ్ల పాలనలో ప్రజలు అనుభవించిన బాధలతో పాటు అన్నిమతాలు,మతప్రబోధకులు,ఆలయాల పట్ల జగన్‌రెడ్డి వ్యవహరించిన తీరే ఓటమికి కారణమన్నారు.ప్రజల్ని హింసించి,దేవుడంటే కనీసం లెక్కలేని రాక్షసపాలనకు ఎప్పటికీ ఎవ్వరి సహకారం ఉండదనేది అనాదిగా నిరూపితమవుతున్న సత్యం అన్నారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,రాష్ట్రం అభివృద్ధి వైపు పయనించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.విగ్రహాల ధ్వంసం,రథాల దగ్ధం,ఆలయాల ఆస్తులు,ఆభరణాల చోరీ,అంతులేని అక్ర మాలు,అవినీతితో దేవుడినీ వదలని దిక్కుమాలిన పరిపాలన సాగించిన ఏకైక ముఖ్యమంత్రిగా సైకో జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు.దేవతల రాజధాని అమరావతి విషయంలో జగన్ సాగించిన దుర్మార్గాలకు కూడా వైకాపా తగిన మూల్యమే చెల్లించుకుందన్నారు.

## మాచర్ల ఆర్టీసీ డిపో నుండి ప్రతిరోజు బెంగుళూరుకు బస్సు సౌకర్యం

మాచర్ల, మేజర్‌న్యూస్

డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో ప్రయాణికుల కోరిక మేరకు మాచర్ల నుండి బెంగళూరుకు సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు మాచర్ల డిపో మేనేజర్ ఆర్. పిచ్చయ్య శనివారం తెలిపారు.ఈ బస్సు ప్రతిరోజు సాయంత్రం 5:30 గంటల సమయంలో మాచర్ల ఆర్టీసీ డిపో నుండి బయలుదేరి మరుసటి రోజు 6:30 గంటలకు బెంగుళూరుకు చేరుతుంది. అదేవిధంగా తిరిగి బెంగళూరు నుండి మాచర్లకు ప్రతిరోజు సాయంత్రం 7 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7:30 గంటలకు మాచర్లకు చేరుతుందని డియం పిచ్చయ్య తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పడగలరని ఆయన కోరారు.

# గేదెలు కాసేందుకు వెళ్లి వాగులో దిగి ఇద్దరు విద్యార్థులు మృతి





పెదకూరపాడు, మేజర్‌న్యూస్

పెదకూరపాడు మండలం లింగంగుంట్ల గ్రామంలో విషాదం లింగంగుంట్ల గ్రామంలో విషాదం నెలకొంది ఎస్సీ కాలనీకి చెందిన విద్యార్థులు సారికుక్క ఈశ్వరయ్య ,ప్రసంగి గేదలు కాసేందుకు వెళ్లి వాగులో దిగి మృతి చెందారు కుటుంబ సభ్యులు స్థానికుల కథనం ప్రకారం ఇవరాలు ఉన్నాయి. గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన నీలంబరం, నాగమణిల ప్రథమ పుత్రుడు సారీకుక్క ఈశ్వరయ్య( 15), ఇదే కాలనీకి చెందిన ఏసుదాసు, కోటేశ్వరమ్మల చిన్న కుమారుడు కుక్కమల్ల ప్రసంగి(16)%శ్రీ%లు శనివారం ఉదయం 11 గంటల సమయంలో తమకున్న గేదెలను మేపేందుకు గ్రామంలోని రైల్వే ట్రాక్ దక్షిణ పొలం వైపు తోలుకెళ్లారు గేదలను పొలాలపై వదిలి పక్కనే ఉన్న వాగులో ఈత కొట్టేందుకు బట్టలు ఫోన్లు వడ్డుపై పెట్టి వాగులోకి దిగారు. వాగులో పూడిక అధికంగా ఉండటంతో దిగిన వెంటనే నీటిలో

- కొనఊపిరితో ఉండటంతో పెదకూరపాడు వైద్యశాలకు తరలింపు
- ఇద్దరు మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారణ
- లింగంగుంట్ల గ్రామంలో విషాదం

కూరుకు పోయారు. కుటుంబ సభ్యులు వారి దగ్గర ఉన్న ఫోన్ కి చేస్తున్న స్పందించకపోవడంతో కొందరు రైల్వే ట్రాక్ దక్షిణ పొలం వైపు వెతకగా వాగు పైన దుస్తులు ఫోన్లో గమనించి వాగులో దిగగా ఇద్దరు విద్యార్థులు పక్కపక్కనే వాగులో కూరుకుపోయారు బంధువులు స్నేహితులు గ్రామస్తులు హుటాహుటిన వాగులో దిగి వారిని వెలికి తీసి ఇంటికి తరలించారు

**ఇంటి వద్ద హై డ్రామా**

ఈశ్వరయ్య ,ప్రసంగిలను వారు మృతి చెందారని భావించి వారి ఇంటి వద్దకు వారిని తీసుకొచ్చారు. ఈ క్రమంలో




ప్రసంగి కి స్థానిక ఆర్.ఎం.పి వైద్యపరిక్షల నిర్వహించగా శ్వాస ఆడుతున్నట్టు గుర్తించి ప్రథమ చికిత్స అందించి పెదకూరపాడు ప్రభుత్వ వైద్యశాలకు ప్రత్యేక వాహనంలో తరలించారు. ఈ క్రమంలో ప్రసంగి నాడి కొట్టుకుంటు న్నట్టు గుర్తించిన వైద్యులు వైద్య సేవలు అందించగా చికిత్స పొందుతూ పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం నందు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం కుక్కమళ్ళ ఈశ్వరయ్య కూడా నాడి కొట్టుకుంటున్నట్లు గమనించిన కుటుంబ సభ్యులు బంధువులు ద్విచక్ర వాహనంపై పెద్దకూరపాడు వైద్యశాల కు తరలించారు. ఇంతకుముందే మృతి చెందినట్లు వైద్యు లు నిర్ధారించారు దీనితో లింగంగుంట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సారికుక్క ఈశ్వరయ్య తొమ్మిదో తరగతి పూర్తి చేసి పదో తరగతిలో అడుగుపెట్ట నున్నారు కుక్కమల్ల ప్రసంగి పదవ తరగతి అయిపోయి ఇంటర్ లో అడుగుపెట్టనున్నారు. ఇరువురు సిరిపురం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తు న్నారు. ఇద్దరు విద్యార్థులు మృతి చెందడంతో కాలనీతో పాటు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



## రెండో రోజు శాస్త్రోక్తంగా శనీశ్వరుని పూజ

వినుకొండ, మేజర్‌న్యూస్

తెలుగు రాష్ట్రాలలోని మొట్టమొదటిసారిగా ఆగమ శాస్త్ర విధి విధానాలతో నిర్మాణం జరిగి వైభవంగా పూజలు జరుపుకుంటున్న మహిమాన్విత శ్రీ జేష్ట ల క్ష్మి సమేత శ్రీ శనీశ్వర స్వామి దేవస్థానం నందు ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడుతున్నాయి.ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు అర్చకులు జానపాటి పరమేశ్వరరావు మాట్లాడుతూ మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఆలయ ఆవరణలో అమ్మవారి ఊరేగింపు కనులు పండగ గా నిర్వహించారు.శనివారం ఉదయం 7 గంటల నుండి ఆదివారం ఉదయం 7 గంటల వరకు 24 గంటల పాటు అఖండ శివ ఏకనామ భజన నిర్వహించబడుతుందని తెలిపారు.సాంబ సదాశివ సాంబ సదాశివ సాంబ సదాశివ సాయి సదా శివ హెూమ్ అను నామంతో దేవస్థానం మారుమోగుతుందని తెలిపారు.లోకకల్యాణార్థం శ్రీ శని దేవుని సన్నిధిలో ఈ అఖండ భజన ప్రతి సంవత్సరం నిర్వహించుచున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు జానపాటి పరమేశ్వర రావు, కూరాకుల రాము,రేవెల్ల శ్రీనివాసరావు,పేరూరు సాయికుమార్, అట్లూరి ప్రసాద్,అట్లూరి మల్లికార్జున,పొట్లూరి శ్రీకాంత్,చలమల రఘు రాం,వెన్న వెంకట లక్ష్మయ్య,పేరూరి కాశీనాథ్, మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.పూజ అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.



## జీవికి టైలర్స్ అసోసియేషన్ శుభాకాంక్షలు




వినుకొండ, మేజర్‌న్యూస్

నియోజకవర్గంలో కానీ విని ఎరుగని రీతిలో వినుకొండ చరిత్రలోనే అత్యధిక మెజారిటీ సాధించిన శాసన సభ్యునిగా రికార్డు నెలకొల్పిన శు భ సందర్భంగా వినుకొండ పట్టణ టైలర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.కె బాండ్ టైలర్ ఆధ్వర్యంలో ఏనుగుపాలెం రోడ్డులోని మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ లోని వారి కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా షేక్ బాండ్ మాట్లాడుతూ యావత్ భారతదేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు చూసేలా 175 అసెంబ్లీ స్థానాలలో 164 స్థానాలు కూటమి గెలవడం శుభ పరిణామం అన్నారు.తెలుగు రాష్ట్రాలలో ఇంతటి భారీ విజయాన్ని నమోదు చేయడం ఒక్క నారా చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమన్నారు.వారి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ చంద్రబాబు పాలన కోరుకోవడం వలనే ఈరోజు ఇంతటి ప్రజా విజయం దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ టైలర్స్ అసోసియేషన్ కార్యదర్శి గోవిందరాజులు,రబ్బాని,తుమ్మ నారాయణ,సయ్యద్ జిలాని,అంజయ్య, వందనం,ఖాసిం మరియు దర్జీ సోదరులు అత్యధికంగా పాల్గొన్నారు.

## రామోజీరావుకు జర్నలిస్టు,ప్రముఖుల నివాళిలు




వినుకొండ, మేజర్‌న్యూస్

ఈనాడు సంస్థల అధిపతి చెరుకూరి రామోజీరావు మరణం ఉభయ తెలుగు రాష్ట్రాల కు తీరని లోటని మీడియా ప్రతినిధులు రాజకీయ నాయకులు, మేధా వులు అభివర్ణించారు. గత గత కొత్తకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రామోజీరావు నిన్న హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.రామోజీరావు అకాల మరణాన్ని చితిస్తూ వినుకొండ మీడియా ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి వినుకొండ విలేకరులు,రాజకీయ నాయకులు, మేధావులు, కవులు,వివిధ రంగాల వరకు ఘనా నివాళులు అర్పించారు.జోహార్ రామోజీ రావు అంటూ నినాదాలు చేశారు.అనంతరం మౌనం పఠించారు.రామోజీ జీవిత ప్రయాణం,ఆయన సేవలు,ఆయన ఎందరికో మార్గదర్శిగా నిలించిన విధానంపై ప్రస్తావించారు.రామోజీరావు సేవలకు ఆదర్శ ప్రయనికి భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదే విధంగా నూజెండ్ల,ఈపురు,బొల్లాపల్లి, శావల్యపురం మండలలోను మీడియా ప్రతి నిధులు,టీడీపీ నాయకులు రామోజీరావు చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.కార్యక్రమంలో హాజరైన వారిలో కూచి రామాంజనేయులు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వి నాయుడు,బిజెపి నాయకుడు మేడ రమేష్,జనసేన నాయకుడు కొనిజేటి నాగ శ్రీను రాయల్,ఉపాధ్యాయ సంఘం నాయకులు చంద్రజిత్ యాదవ్,బివి నాగేశ్వరరావు,రోటరీ క్లబ్ అధ్యక్షులు సిరిమామిళ్ల కోటేశ్వరరావు,సహాయ గవర్నర్ ఆలా శ్రీనివాసరావు,చైతన్య స్రవంతి అధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వరరావు,జర్నలిస్టు సంఘ నాయకులు ప్రకాశరావు యార్లగడ్డ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# కేసానుపల్లి గ్రామ నూతన సర్పంచ్ గా ప్రసాదరావు

దాచేపల్లి, మేజర్‌న్యూస్

గురజాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మండలంలోని కేసానుపల్లి గ్రామ నూతన సర్పంచ్ గా శ్రీపతి ప్రసాదరావు శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ముందుగా టపాసులు పేలుస్తూ , తీన్మార్ తో భారీగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు కన్నుల పండుగగా ఘనంగా ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ , పార్టీకి విధేయతగా పనిచేస్తూ , గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని , గ్రామంలో ఎలాంటి సమస్యలు వచ్చినా ఎదుర్కొని అభివృద్ధి పథంలో గ్రామాన్ని ముందు ఉంచడంలో నా వంతుగా తోడ్పతానని తెలిపారు . అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరి రామకోటయ్య శాలువా కప్పి సన్మానించారు . ఈ





కార్యక్రమంలో నెల్లూరి కోటయ్య , నెల్లూరి హనుమంతరావు , నెల్లూరి రామారావు , కొల్లూరి నాగేశ్వరరావు , షేక్ జానయ్య , ఉపసర్పంచ్ లు మీసాల బాబు చెట్టిపోగు యేసు దానం , వినుకొండ పోలేసు , జనసేన పార్టీ నాయకుడు కోట మధు , కోట సాయికుమార్ , జక్కుల వీరస్వామి , చెట్టిపోగు పెద్ద పాపయ్య , వినుకొండ సుధీర్ కుమార్ , చెట్టిపోగు యేసయ్య , శ్రీపతి లింగయ్య , చెట్టిపోగు ఏసు పాదం ,మీసాల యిర్మియా , తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామాంజనేయ ఆలయం మూడవ ప్రతిష్ఠ కార్యక్రమం



మాచవరం, మేజర్‌న్యూస్

అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఏపీ చైర్మన్, మరియు పీడీ డిఆర్డిఏవెలుగు శ్ బి బాలు నాయక్ ఆధ్వర్యంలో శ్రీ సీతా రామాం జనేయ ఆలయ 3 వ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా మాచవరం మండలం నాగేశ్వరపురం తండా లో పేద మహిళలకు చీర ల పంపిణీ మరియు పీడీ బి బాలు నాయక్ చేతుల మీదుగా అన్నదానం కార్యక్ర మం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు కు ముగ్గుల పోటీలు, యు వకులు కు పందేపు గుండు ఎత్తుట లాంటి పోటీ లు నిర్వహించి, నగ దు మరియు మెమెంటో తో సత్కరించారు, అలాగే పాల్గొన్న సర్పంచ్, ఎంపీటీసీ,గ్రామ పెద్దలు ఆలయ కమిటీ నిర్వాహకులను సత్కరించారు.

# మాల మహానాడు వర్కింగ్ అధ్యక్షుల ఎంపిక

వినుకొండ, మేజర్‌న్యూస్

నియోజకవర్గం మాల మహానాడు వర్కింగ్ అధ్యక్షులుగా కొట్టే వెంకట్రావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.వినుకొండ మండలం గోనుగుంట్ల వారి పాలెం గ్రామానికి చెందిన కొట్టే వెంకట్రావును వినుకొండ నియోజకవర్గ మాల మహానాడు వర్కింగ్ అధ్యక్షులుగా,జాతీయ అధ్యక్షులు గోళ్ల అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ చేతుల మీదగా శనివారం నియామక పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగాజాన్ పాల్ మాట్లాడుతూ నేటి నుండి జాతీయ రాష్ట్ర జిల్లా కమిటీలా పిలుపుమేరకు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పనిచేస్తూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని గ్రామ గ్రామానికి తీసుకువెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.నియోజకవర్గంలోని ఉద్యోగులు మహిళలు విద్యార్థులు కార్మిక కర్షకులు కమిటీలుగా ఏర్పాటు చేయాలని మాలల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా కొట్టా వెంకటరావు మాట్లాడుతూ జాతీయ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ కమిటీ మేరకు పనిచేస్తానని నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కమిటీకి కట్టుబడి పని చేస్తానని నాకు పదవి ఇచ్చినందుకుగాను కమిటీ సభ్యులందరికీ



ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కొంద్రు విజయ్,కార్యదర్శి రాయని చిన్న,వినుకొండ నియోజకవర్గ అధ్యక్షులు కీర్తిపాటి వెంకటేశ్వర్లు,వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ వాళ్లపై వైసీపీ మూకల రాళ్లదాడి

ఈపూరు, మేజర్‌న్యూస్



మండలంలోని బొమ్మరాజు పల్లి గ్రామంలో గత ఎన్నికల్లో జరిగిన చెదురు మొదరు సంఘటనలను దృష్టిలో వైసిపి వర్గీయులు టిడిపి వర్గీయుల పైరాళ్ళ దాడి చేశారు.వైసిపి వర్గీయులు చేసిన దాడిలో టిడిపి వర్గానికి చెందిన ఇరువురికి గాయాలు అయ్యాయి.పార్టీల గురించి సెల్ ఫోన్ లో పెట్టిన పోస్టులే గొడవకు కారణంగా చెబుతున్నారు.పోస్టులు పెట్టిన యువకుల మధ్య గొడవ చిలికి చిలికి గాలి వానగా మారింది. ఈ సందర్భంగా ఒకరిపై ఒకరు రాళ్లతో దాడి చేసుకున్నారు.రాళ్ల దాడిలో వీర్ల కోటేశ్వరరావు,చల్లా అంకారావులకు గాయాలు కాగా వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న వినుకొండ రూరల్ సి ఐ సుధాకర్,ఈ పూరు ఎస్సై మహమ్మద్ ఫిరోజ్ లు గ్రామాన్ని చేరుకొని ఇరువర్గాలను చదరగొట్టి గొడవను సద్దుమనిగేలా చేశారు.



అనంతరం ఎస్ఐ ఎస్కే మహమ్మద్ ఫిరోజ్ గ్రామంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఇరు వర్గాలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# అక్షర యోధుడు రామోజీరావు మృతికి సంతాపం తెలిపిన యరపతినేని శ్రీనివాసరావు

దాచేపల్లి, మేజర్‌న్యూస్

అక్షర యోధుడు ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ , మీడి యా దిగ్గిజం , రామోజీరావు పార్థివ దేహానికి తెలు గుదేశం పార్టీ గురజాల నియోజకవర్గం శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఘన నివాళులర్పించారు. పరమపదించిన అక్షర యోధుడు రామోజీరావు పార్థివ దేహానికి యరపతినేని శ్రీనివాసరావు శనివారం రామోజీ ఫిలిం సిటీ కి వెళ్లి ప్రగాఢ సంతాపం తెలియ జేశారు.ఈసందర్భంగా యరపతినేని మాట్లాడుతూ ,పాత్రికేయ విలువలకు ప్రామాణికంగా,రాయని పెదబాలశిక్షగా నిలిచిన మహోన్నత శిఖరం ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతి,విషాదానికి గురి చేసిందన్నారు .జర్నలిజం అయినా,వ్యాపారం అయినా అపారమైన ముందుచూపు,పక్కా ప్రణాళికల,క్రమశిక్షణతో తన దైన విజయాలు సొంతం చేసుకున్న అజాతశత్రువు రామోజీరావు అని అన్నారు.పుట్టిననేలకు ప్రపంచస్థాయి గుర్తింపుతో తెలుగు ప్రజలందరు గర్వపడేలా చేశారని రామోజీరావు విజయాలు,ఆయన సేవా కార్యక్ర మాలు,సాధించిన అరుదైన ఘనతల్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.అలాంటి వ్యక్తి మనల్ని విడిచి తిరిగి రాని లోకాలకు వెళ్లడం తీరని లోటని ఆయన ఆత్మకు శాంతి కలగాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడుని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# తెలుగుజాతి వెలుగు పెంచిన కారణజన్ములు రామోజీరావు




చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: తెలుగుజాతి వెలుగులు పెంచిన కారణజన్ములు.... ఈనాడు గ్రూపు సంస్థల అధినేత పద్మ విభూషణ్ రామోజీరావు అని కొనియాడారు మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. తెలుగు జాతి సగర్వంగా మా వాడని చెప్పుకునే మీడియా మొఘల్ రామోజీరావు అస్తమయం ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ తీరని లోటని, తెలుగు తల్లి మరో కొడుకును కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రామోజీరావు మరణవార్త విన్నవెంటనే ప్రత్తిపాటి హైదరాబాద్ వెళ్లారు. రామోజీ ఫిల్మ్ సిటీలో రామోజీరావు పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘన నివాళులర్పించారు. అనంతరం రామోజీరావు కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ జర్నలిజం, సినీ రంగాలతో పాటు వివిధ వ్యాపారాలు, ప్రత్యేకించి తెలుగు భాష కోసం రామోజీరావు చేసిన కృషిని ఎప్పటికీ మరిచిపోలేమన్నారు. కృష్ణా జిల్లాలో ఒక చిన్నగ్రామం, సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి అసాధారణ స్థాయికి చేరిన బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీరావు అని, ఆయన జీవితం భావితరాలకి ఒక స్ఫూర్తి పాఠం అని పేర్కొన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, స్వయంకృషితో ఎవరు ఏ స్థాయికైనా చేరవచ్చనడానికి రామోజీరావు ఎప్పటికీ ఒక ఉదాహరణగా నిలిచిపోతారని.. అలాంటి వ్యక్తి ఆకస్మిక మరణంతో ఆయన కుటుంబంతో పాటు తెలుగుజాతే ఇంటిపెద్దను కోల్పోయినంత బాధగా ఉందన్నారు ప్రత్తిపాటి. తెలుగు నాట తరాలను ప్రభావితం చేసిన కలం విరామం తీసుకుందన్నారు. కలం బాట పట్టి అక్షర సేద్యం చేసిన యోధుడు విశ్రాంతి తీసుకుంటున్నారని అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం, సమాజంలో సత్య రక్షణ కోసం, సస్యవిప్లవం కోసం రామోజీరావులా సేవలు అందించిన వ్యక్తి మరొకరు లేరని, రారు అనడంలోనూ అతిశయోక్తి లేదని, ఈ కష్టసమయంలో ఆయన కుటుంబ సభ్యులు, ఈనాడు గ్రూపు సంస్థల సిబ్బంది అందరికీ ఆ భగవంతుడు తోడుగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## అక్షర యోధుడి మృతికి సంతాపం తెలిపిన జీవి



వినుకొండ మేజర్ న్యూస్: అక్షర యోధుడికి పార్థివ దేహానికి వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ఘన నివాళులర్పించారు. పరమపదించిన అక్షర యోధుడు రామోజీ రావు పార్థివ దేహానికి శనివారం జీవి రామోజీ ఫిలిం సిటీకి వెళ్లి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈసందర్భంగా జీవి మాట్లాడుతూ పాత్రికేయ విలువలకు ప్రామాణికంగా, రాయని పెదబాలశిక్షగా నిలిచిన మహోన్నత శిఖరం ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతి,విషాదానికి గురి చేసిందన్నారు. మార్గదర్శి, ఈనాడు మొదలు అడుగుపెట్టిన ప్రతిరంగం,ప్రారంభించిన ప్రతివ్యాపారంలో విశ్వసనీయతే ఊపిరిగా అద్భుత ప్రయాణం సాగించిన అరుదైన విజేత రామోజీరావు అని కొనియాడారు.జర్నలిజం అయినా, వ్యాపారం అయినా అపారమైన ముందుచూపు,పక్కా ప్రణాళికల, క్రమశిక్షణతో తన దైన విజయాలు సొంతం చేసుకున్న అజాతశత్రువు రామోజీరావు అని అన్నారు.ఈనాడు దిన పత్రికను సామాన్యుడి చేతిలో పాశుపతాస్త్రంగా మార్చిన ప్రజాపక్షపాతి,ఈటీవీని జన గళంగా వినిపించిన అక్షరయోధుడని అక్రమార్కులపై సమరశంఖం పూరించిన కలం వీరుడు రామోజీ అని తెలుగు ప్రజలకు ఇంటి పెద్ద, అని ప్రశంసించారు. పుట్టినేలకు ప్రపంచస్థాయి గుర్తింపుతో తెలుగు ప్రజలందరు గర్వపడేలా చేశారని రామోజీరావు విజయాలు,ఆయన సేవా కార్యక్రమాలు,సాధించిన అరుదైన ఘనతల్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.అలాంటి వ్యక్తి మనల్ని విడిచి తిరిగి రాని లోకాలకు వెళ్లడం తీరని లోటని ఆయన ఆత్మకు శాంతి కలగాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడుని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## నారా లోకేష్ అభినందనలు అందుకున్న మన్నవ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

టీడీపీ 25 సంవత్సరాలుగా గెలవని నరసరావుపేట నియోజకవర్గాన్ని గెలిపించటం కోసం నరసరావుపేట పరిశీలకుడిగా ఎంతో కష్టపడి పని చేసి అలాగే అయన సొంత నియోజకవర్గమైన గుంటూరు పశ్చిమ లో కూడా టీడీపీ విజయం సాధించటానికి శ్రమించిన మన్నవ మోహనకృష్ణ ని నారా లోకేష్ శనివారం అభినందించారు. యువనేత, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని ఉండవల్లిలోని తన నివాసంలో కలిసి న టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సీనియర్ నాయకుడు, నరసరావుపేట పరిశీలకుడు మన్నవ మోహన కృష్ణ . లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మన్నవ మోహన కృష్ణ నారా లోకేష్ గారితో మాట్లాడుతూ యువగళంతో రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేసి టీడీపీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చి, తెలుగుదేశంపార్టీ ఇంత అఖండ విజయం సాధించటంలో కీలకపాత్ర పోషించిన నారా లోకేష్‌కి శుభా కాంక్షలు అని అన్నారు. పసుపు జెండా రెపరెపలాడేలా తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం, నరసరావుపేట నియోజక వర్గంలో అహర్నిశలు శ్రమించి మంచి మెజారిటీతో గెలిచేలా పని చేసినందుకు నారా లోకేశ్ మన్నవ మోహనకృష్ణని ప్రత్యేకంగా అభినందించారు.

## ఎన్డీఏ కూటమి గెలుపుకి సేవలందించిన నాయకులు కార్యకర్తలు అందరికీ అభినందనలు తెలియజేసిన నాదెండ్ల మనోహర్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్‌ని చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజ రమేష్ శనివారం తెనాలిలో స్నేహపూర్వకంగా కలిశారు. జనసేన పార్టి పోటీచేసిన 21 స్థానాలకు గాను 21 గెలిసిన దానిలో పవన్ కళ్యాణ్ తో పాటు నాదెండ్ల మనోహర్ కృషి ఎంతో ఉందని రాజా రమేష్ అన్నారు. జనసేన పార్టీని రాష్ట్రస్థాయిలో గత ఐదు సంవత్సరాలుగా తన భుజస్కందల పై వేసుకొని పార్టీని నడిపించినటువంటి నాయకులు మనోహర్ అని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి అందుబాటు లో ఉంటూ పార్టీని బలోపేతం చేసే దానిలో మనోహర్ కృషి ఏనలేదని అన్నారు.

నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజక వర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ప్రతిపాటి పుల్లారావు గెలుపుకు కృషిచేసిన జనసేన పార్టీ నాయకులు అందర్నీ ఆయన అభినందించారు. రానున్న కాలంలో చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, తెలుగుదేశం, బిజెపిలతో కలిసి మంచి పరిపాలన చేసే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, మండల అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొని మనోహర్‌కి దుశ్యాలవాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం






చిలకలూరిపేట, మేజర్ న్యూస్: పట్టణంలోని తూర్పు దళితవాడలో ఉన్న చంద్రమౌళి పార్కులో శనివారం ఫ్రెండ్లీ కాంస్టిట్యూషన్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలోలో గెలుపొందిన టీములకు బహుమతి ప్రదానం జరిగింది. ఇటీవల 10 రోజులపాటు ఈ పోటీలు రాష్ట్ర స్థాయిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిడిపి యువనాయకులు సింగు అజిత్ కుమార్ పాల్గొని బహుమతి ప్రదానం చేశారు. ప్రథమ బహుమతి లక్ష రూపాయలను చీరాల వేటపాలెం జట్టు కైవసం చేసుకుంది. అలాగే స్వితీయ బహుమతి 70,వేల రూపాయలు నరసరావుపేట జట్టు సొంతం చేసుకుంది. తృతీయ బహుమతి 50 వేల రూపాయలు మద్దిపాడు ఒంగోలు జిల్లా జట్టు గెలుచుకుంది, 4వ బహుమతి 20 వేల రూపాయలు కూడా అందజేజారు.

ఈ సందర్భంగా అజిత్‌కుమార్ మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. తాను ఈ టోర్నమెంటు కు ఆర్థిక సాయం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ రాజా రమేష్, టిడిపి నాయకులు కుల్లి చినబాబు, జనసేన నాయకులు శుభాని, టోర్నమెంట్ నిర్వాహకులు తదితరులున్నారు.